Vol/సంపుటి: 1 | No./సంచిక: 338 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 08 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

రాహుల్‌కు చుక్కెదురు

శిక్షపై స్టేకు కోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ,జూలై 7 (యదార్థవాది) పరువు నష్టం కేసులో రాహుల్‌కి విధించిన శిక్షపై స్టే విధించేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది. అయితే, ఈ తీర్పుపై తాము న్యాయపరంగా మరింత ముందుకెళతామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఆయన 'రాహుల్ గాంధీ అనర్హత వేటుపై గుజరాత్ హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పును మేము గమనించాము. ఈ కేసులో న్యాయమూర్తి వాదన అధ్యయనం చేస్తాం. ఈ కేసును మరింత ముందుకు తీసుకెళ్లాలనే మా సంకల్పాన్ని మిగతా 2లో..

ఐ ప్యాక్ నివేదికలో ఏపీ ఎమ్మెల్యేల భవిష్యత్తు

గ్రాఫ్ తగ్గిన ఎమ్మెల్యేలు ఇంఛార్జ్‌ల మార్పుపై జగన్ చర్చలు

అమరావతి జూలై 7 (యదార్థవాది) రాజకీయ సలహాల సంస్థ ఐప్యాక్ టీమ్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. వైసీపీకి ఐప్యాక్ సలహాలు అందిస్తోన్న విషయం తెలిసిందే. శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐప్యాక్ టీమ్ ఇంఛార్జ్ రిషిరాజ్, సహ సభ్యులు, వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై చర్చించారు. నియోజకవర్గాల్లో పార్టీ తాజా పరిస్థితిపై విశ్లేషించారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమం తీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమాలలో మంత్రులు, మిగతా 2లో..

మోడీ పర్యటనను బహిష్కరిస్తున్నం

- ప్రధాని పర్యటనలో బీఆర్ఎస్ నేతలు పాల్గొనరు
- తెలంగాణ పుట్టుకనే ప్రధాని అవమానించారు
- గుజరాత్‌కు రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ
- తెలంగాణకు మాత్రం రూ.520 కోట్ల వ్యాగన్ ఫ్యాక్టరీనా
- భూ దందాలు చేసేవారే ధరణిని వ్యతిరేకిస్తున్నారు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ జూలై 7(యదార్థవాది) ప్రధాని మోడీ పర్యటనను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని వస్తున్న వార్తల నేపథ్యంలో కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించి, బీఆర్ఎస్ ఇక పోరాటమేనని ప్రకటించారు. ఇప్పుడు అదే రీతిలో బీఆర్ఎస్ కూడా తన ప్రతిస్పందన తెలిపింది. తెలంగాణ వ్యతిరేక ప్రధాని మోడీ అని మంత్రి కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. అలాంటి ప్రధాని వస్తే తాము పాల్గొనబోమని ప్రకటించారు. తెలంగాణ పుట్టుకనే అవమానించిన వ్యక్తి ప్రధాని మోదీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణపై వ్యతిరేకతను నరనరాన జీర్ణించు కున్నారని విమర్శించారు. ఏ మొహం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రులు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. విభజన హామీలను ప్రధాని మిగతా 2లో..

నేడు వరంగల్‌కు ప్రధాని

- 6,050 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆర్ట్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ
- భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- భద్రతా వలయంలో వరంగల్ పట్టణం

హనుమకొండ జూలై 7(యదార్థవాది) ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తొలిసారి వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా భారీగా ఏర్పాట్లు చేశారు. అలాగే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం ఇక్కడకు ప్రత్యేక హెలికాప్టర్‌లో రానున్నారు. ఈ క్రమంలో ఆయన హనుమకొండలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రధాని మొదట భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని, ఆ తర్వాత ఆర్ట్స్ కళాశాల మైదానం చేరుకుంటారు. సభా వేదిక వద్దే అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మిగతా 2లో..

ఫలక్‌నామాకు తప్పిన ముప్పు

మంటలతో దగ్ధమైన రెండు బోగీలు

చైన్ లాగడంతో ప్రయాణీకుల క్షేమం

2 లో..

కస్తూర్బా విద్యాలయంలో కలుషితాహారం

70 మంది విద్యార్థినులకు అస్వస్థత

వనపర్తి జిల్లా అమరచింత కేజీబీవీలో ఘటన అర్ధరాత్రి వేళ వాంతులు చేసుకున్న బాలికలు ఉదయానికి మరింత విషమించిన ఆరోగ్యం ఆత్మకూరు ఆసుపత్రికి తరలింపు

వనపర్తి జూలై 7 (యదార్థవాది) కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలుషిత ఆహారం తిన్న విద్యార్థుల్లో 70 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వనపర్తి జిల్లా అమరచింతలో జరిగిందీ ఘటన. గురువారం రాత్రి సాంబారు, వంకాయ కూరతో భోజనం చేసి నిద్రపోయిన బాలికలు అర్ధరాత్రి లేచి వాంతులు చేసుకున్నారు. కడుపులో మంటతో విలవిల్లాడిపోయారు. రాత్రి ఒకే ఒక్క టీచర్ ఉండడంతో వారిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయారు. ఉదయానికి వారి పరిస్థితి మరింత విషమించడంతో వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి 40 మంది విద్యార్థులను మరింత మెరుగైన మిగతా 2లో..

అవినీతిపై పోరాటం ఆగదు

ఛత్తీస్‌గఢ్‌లో రూ.7,600 కోట్ల అభివృద్ధి పనులు

కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ ప్రధాని

రాయ్‌పూర్ జూలై 7(యదార్థవాది) ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. అవినీతి ప్రభుత్వంపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదన్నారు. భయపడేవాడు మోదీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌గఢ్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఈ ఏడాది చివరిలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే. మోదీ శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాజధాని నగరం రాయ్‌పూర్‌లో రూ.7,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భయపడేవాడు మోదీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించి నప్పటికీ, తాను ఛత్తీస్‌గఢ్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు. పేదలకు కాంగ్రెస్ శత్రువు అని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో ఆ గాలి మిగతా 2లో..

2 లో..

తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్‌గా ప్రకాశ్ జవదేకర్

వర్గ తప సంఘం మహాసాం భేటీ కావాలని నిర్ణయించింది.

రాహుల్‌కు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..
తాజా తీర్పు చెప్పండి' అని రవిశేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రివ్యూ పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చడాన్ని బీజేపీ స్వాగతించగా, కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సత్యమే గెలుస్తుందని బీజేపీ వ్యాఖ్యానించగా, కాంగ్రెస్ స్పందిస్తూ, మోసం, ప్రజాధనం దుర్వినియోగాలను ఉరిత పెట్టినందుకు రాహుల్‌ను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పే కీలక వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీపై ప్రస్తుత కేసు మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర కేసులు కూడా దాఖలయ్యాయని తెలిపింది. వీర్ సావర్కర్ మనుమడు దాఖలు చేసిన కేసు ఉపసంహరణ పిటిషన్‌లో ఒకటి అని గుర్తు చేసింది. ఆయనపై ఏసియన్ క్రిమినల్ పరువు నష్టం కేసులు నమోదై, విచారణలో ఉన్నాయని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ఆయనను దోషిగా నిర్ధరిస్తూ క్రింది కోర్టు ఇచ్చిన తీర్పు ఏ విధంగానూ అన్యాయమైన కాదని, ఈ తీర్పులో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది. గాంధీ అపీలును దాసిలోని యోగ్యతల ఆధారంగా సాధ్య మైనంత త్వరగా విచారిస్తే, తీర్పు చెప్పాలని సెషన్స్ కోర్టును ఆదేశించింది. గుజరాత్ హైకోర్టు తీర్పును బీజేపీ స్వాగతించింది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఇచ్చిన ట్వీట్‌లో 'సత్యమేవ జయతే' అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిటిషన్‌ను గతంలో సూరత్ సెషన్స్ కోర్టు తోసిపుచ్చిందని, ఇప్పుడు గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చిందని చెప్పారు. తీవ్రమైన వ్యాఖ్యలు కూడా చేసిందన్నారు. రాహుల్ గాంధీ వరుసగా నేరాలు చేసే వ్యక్తి అని, ఓటీసీ నమూనానికి క్షమాపణ చెప్పడానికి బదులు, కాంగ్రెస్ నిస్సిగ్గుగా ప్రవర్తిస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సింగ్ సుర్జేవాలా ఇచ్చిన ట్వీట్‌లో, వంచన, మోసం, ప్రజాధనం దుర్వినియోగాలను బయట పెట్టి నందుకు రాహుల్ గాంధీని శిక్షిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులను మోసగించిన నీరవ్ మోదీ, అమిత్ మోదీ, సీఎల్ మోదీ, మోహల్ భోక్సీ వంటివారిని శిక్షించడానికి బదులు ప్రజా ధనం దుర్వినియోగమవుతుండటాన్ని, మోసాలను బయట పెట్టిన 'మెసెంజర్'ను శిక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్‌గా ప్రకాశ్ జవదేకర్

హైదరాబాద్ జాతి 7 (యుదార్థవాది)బరాబర నెలల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకూ ఇంఛార్జ్‌ల నియామకం తెలంగాణ ఎన్నికల ఇంఛార్జ్‌గా కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను బీజేపీ అధిష్ఠానం నియమించింది. తెలంగాణ సహా పలు రాష్ట్రాలలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల జరగనున్న రాష్ట్రాలకు ఇంఛార్జ్‌లను నియమించింది. తెలంగాణకు ప్రకాశ్ జవదేకర్ ను ఇంఛార్జ్‌గా, సునీల్ బన్సల్ ను సహాయ ఇంఛార్జ్‌గా నియమించింది. మరో ఐదారు నెలల్లో తెలంగాణ ఎన్నికల సమీపంలో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను కిషన్ రెడ్డికి అప్పగించిన సమాచారం తెలిసిందే.ఇతర రాష్ట్రాల విషయానికి వస్తే ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఇంఛార్జ్‌గా ఓమ్ మాథుర్, సహాయ ఇంఛార్జ్‌గా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగా మన్‌సుఖ్ మాండవీయ, రాజస్థాన్ ఇంఛార్జ్‌గా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ ఇంఛార్జ్‌గా గుజరాత్ మాజీ డిప్యూటీ సీఎం నితిన్ పటేల్, మధ్యప్రదేశ్ ఇంఛార్జ్‌గా కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్, సహాయ ఇంఛార్జ్‌గా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను నియమించింది.

అక్రమ ఆక్వా చెరువులతో కాలుష్యం

తవ్వకాలను నిలిపివేయాలని సిపిఎం డిమాండ్

ఏలూరు,జాతి7 (యదార్థవాది) : కైకలూరు నియోజకవర్గంలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలను తక్షణం ఆపాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎరవి దివాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎరవితోపాటు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, ప్రసాం కిషోర్, జిల్లా నాయకులు కె.క్రీస్తానన్, ఎం.మహంకాళి ఉన్నారు. అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు వ్యతిరేక పోరాట గ్రామాల నాయకులతో కలిసి ఈ సమావేశం నిర్వహించారు. గురువారం కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి మండలాల్లోని అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు జరిగే గ్రామాలను, కైకలూరు మండలం సాయిపాలెంలో నిర్మిస్తున్న ఫిషర్‌మన్ ఫిషరీస్ అక్వాజన్ ఏ³ లాంట్ నిర్మాణ ప్రదేశంలో సిపిఎం జిల్లా బృందం పర్యటించిందన్నారు. తాము పర్యటించిన గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా, అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వాపై వచ్చే ఆదాయానికి ఆశపడి విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇస్తుందని ఆరోపించారు. ఈ సమయంలో ప్రజాధిక్కారాన్ని విస్మరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే తవ్విన ఆక్వా చెరువుల ముగుసు పలుచోట్ల ఆర్ అండ్ ఆర్ పరిహారాలు మీదకు కూడా చల్లిందని, నానలు ఎక్కువైతే ఆ ముగుసగనీరంతా ఇళ్లలోకి చేరుతుందని ఈ విషయం తమ పరిశీలనలో వెల్లడైందని చెప్పారు. జిఒ నెంబర్ 7,14,ఇతర నిబంధనలను సైతం బల్లం ఫిషన్నారన్నారు. నిబంధనలు పాటించకుండా చెరువులు తవ్వుతున్న యజమానులపై కాకుండా స్థానిక ప్రజలను పోలీసులు బెదిరిస్తున్నారని ఆగ్రహోన్న వ్యక్తం చేశారు. కానుకొల్లులో 50 మంది పోలీసులు మోహరించారని, గ్రామంలో యువకుల్ని కొద్దిగంటలపాటు స్టేషన్లో నిర్బంధించి, బీభత్సం సంభవించారని చెప్పారు. ఎస్‌ఆర్పీ అగ్రహారంలో గ్రామస్థులపై రెండు కేసులు నమోదు చేసి అందోళన అకుంటే జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. కైకలూరుమండల్ మైల్డ్ డి.నాగేశ్వరరావు అందరోగే అక్రమ ఆక్వాచెరువుల తవ్వకాలు, ఫిషరీస్ అక్వాజన్ ఏ³ లాంట్ నిర్మాణం సాగుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే కైకలూరు సర్కిల్లోని పోలీసు యంత్రాంగం, తహసీల్దార్లు, జిల్లా ఫిషరీస్ అధికారులు తరరకంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు ? ప్రజారోగ్యం, పర్యావరణమే ప్రధాన లక్ష్యంగా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిషరీస్ అక్వీజన్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రజల ఆవాసాలు, మందిరీటి చెరువులు, పొలాలకు దూరంగా నిర్మించుకునేలా అనుమతులు మార్చాలని డిమాండ్ చేశారు. ప్రజలపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని పోలీసుల అనుచిత తోక్కం, నిర్భందం ఆపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రజల పక్షాన ఉంటారో పెత్తందారుల పక్షాన ఉంటారో తేల్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మారుకోకపోతే అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో జరుగుతున్న ఉద్యమాన్ని జిల్లాస్థాయి ఉద్యమంగా మార్చి స్తామని అందుకు తగిన కార్యచరణ కూడా రూపొందిస్తామని పెర్కొనించారు

నేడు వరంగల్‌కు ప్రధాని

మొదటిపేజీ తరువాయి..
వరంగల్ ఎంపీ సమసూరి దయాకర్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పాల్గొంటారు. ప్రధాని పర్యటన ఉదయం 7.35 గంటలకు ప్రధాని మోదీ ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసి విమానాశ్రయం నుంచి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానంలో బయలుదేరి ఉదయం 9.25 గంటలకు హైదరాబాద్ హకీంపేట ఎయిర్‌పోర్టు చేరుకుంటారు. అక్కడ నుంచి ఎంఐ17 హెలికాప్టర్ ద్వారా వరంగల్ బయలు దేరుతారు. మామునూరు విమానాశ్రయంలోని హెలిప్యాడ్‌లో దిగుతారు. మామునూరు నుంచి రోడ్డు మార్గాన భద్రకాళి దేవాలయానికి చేరుకుంటారు. అమ్మవారికి పూజలు చేస్తారు. తరవాత సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం చేరుకుంటారు. అక్కడ వీఐపీలనీ, వ్యాగన్ తయారీ యూనిట్‌తో పాటు జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించిన శంకుస్థాపనలు అభివృద్ధిపనులకు భూమిపూజ చేస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం హనుమకొండకు రానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. అధికార యంత్రాంగంతో పాటు, బీజేపీ శ్రేణులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. మరోవైపు బీజేపీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ రాకేందర్ శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌ను సందర్శించారు. ప్రధాని భద్రతా ఏర్పాట్లలో భాగంగా భద్రత పోలీసు దళాలకు చెందిన హెలికాప్టర్ నగరంలో చక్కర్లు కొట్టింది. ప్రధాని ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో భద్రకాళి అతిథిగృహంలో హెలికాప్టర్ ద్వారా ప్రసంచి పరిశీలించారు. మోదీ హెలికాప్టర్ దిగే మామునూరు విమానాశ్రయం, దాని పరిసరాలపై కూడా హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం నగరానికి వచ్చారు. ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసే పీఓహెచ్, వ్యాగన్ తయారీ యూనిట్ స్థలాన్ని సందర్శించారు. మరోవైపు ప్రధాని భద్రకాళి అలయంలో అమ్మవారిని దర్శించుకోనుండటంతో కేడబ్ల్యూఎంసీ కమిషనర్ పేక్ రిజ్వాన్ బాషా అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర నాతన అధ్యక్షులు కిషన్ రెడ్డి హనుమకొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డికి బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తరవాత భద్రకాళీ అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌కు చేరుకుని హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలించారు. భద్రతా బలగాలు ఏర్పాట్లపై చర్చించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరంలో పోలీసుల ఆంక్షలు విధించారు. నో ఫ్లైయింగ్ జోన్‌గా వరంగల్ నగరాన్ని ప్రకటించారు. డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ డివైజెస్‌ను నిషేధం విధించారు. దీంతో పాటు నగరంలో 144 సెక్షన్ అమలు చేశారు. మామునూర్ ఎయిర్ పోర్ట్, ఆర్ట్స్ కాలేజ్ మైదానం ఎన్ఐఏ భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. నేడు ప్రధాని మామునూర్ ఎయిర్ పోర్ట్ వద్ద నిర్వహించే బహిరంగ సభ నుంచి ప్రసంగిస్తారు. వరంగల్ నగరంలో పోలీసుల ఆంక్షలు విధించారు. నో ఫ్లైయింగ్ జోన్‌గా వరంగల్ నగరాన్ని ప్రకటించారు. డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ డివైజెస్‌ను నిషేధం విధించారు. దీంతో పాటు నగరంలో 144 సెక్షన్ అమలు చేశారు. మామునూర్ ఎయిర్ పోర్ట్, ఆర్ట్స్ కాలేజ్ మైదానం ఎన్ఐఏ భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. నేడు ప్రధాని మామునూర్ ఎయిర్ పోర్ట్ వద్ద నిర్వహించే బహిరంగ సభ నుంచి ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ పాలనలో ఉన్న ఆరోపిస్తూ, భూ దందాలు చేసే వ్యక్తులే భరతిని వదలబోన్నారని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయన్నారు. ఆ పార్టీల మోసాలు ప్రజలకు తెలుసని వెల్లడించారు. సీఎం కేసీఆర్ పోలాలాన్ని గురించి ఇతర రాష్ట్రాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పాలనలో రంలో ఏర్పాటు చేయనున్న పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్, వ్యాగన్ తయారీ యూనిట్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. జిల్లా చుపుకాయికంగా, పారిశ్రామికంగా పురోగతి సాధిస్తుందన్నారు. అనుబంధ పరిశ్రమల ఏర్పాటు జరిగి అనేక మంది ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ రెండు పరిశ్రమల వల్ల వరంగల్ ఉమ్మడి జిల్లా రూపురేఖలు మారిపోతాయన్నారు. రైల్వే శాఖ ప్రస్తుతం వ్యాగన్ తయారీ యూనిట్‌లో ఏటా 6,050 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మోదీ పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరంలో బీజేపీ నేతల నందిత నెలకొంది. హోటళ్లు, లాడ్జీలు బీజేపీ నేతలకే కేటాయించాలని ప్రభుత్వం కాంగ్రెస్‌లో రాహుల్ హోదా ఏంటని నిల దీశారు. కుసుమ జగదీశ్ అకాల మరణం ఎంతో బాధించిందని, సాయిచంద్ మరణం పార్టీకి ఎంతో తీరని లోటన్నారు. ఇద్దరి అకాల మరణంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కలత చెందారని తెలిపారు. ఇద్దరి కుటుంబాలకు పార్టీ ప్రజాప్రతినిధులు నెల తీతం అండదేస్తామని చెప్పారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా సాయిచంద్ సతీమణి రజనిని నియమిస్తున్నామని వెల్లడించారు.

ఫలక్‌నామాకు తప్పిన ముప్పు

భువనగిరి జాతి7 (యదార్థవాది) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్ర మాదం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పగిడిపల్లి'లొమ్మాయిల్లి మధ్య హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లోని రెండు బోగీల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే రైలును నిలిపివేశారు. ప్రయాణికులను రైలులో నుంచి దించివేశారు. దీంతో ప్రాణనష్టం తప్పింది. అంతకే మంటలు క్రమంగా మిగతా బోగీలకు విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పొగలు కమ్ము కున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సీకింద్రాబాద్ నుంచి ఘటనా స్థలానికి బయలు దేరారు. అగ్నిప్రమాద సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రయాణికులంతా అప్రమత్తమై వెంటనే దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పగిడిపల్లి 'లొమ్మాయిల్లి మధ్యలో రైలు సికింద్రాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఓ వ్యక్తి అప్రమత్తమై ైన్ లాగాడు. దీంతో ప్రయాణికులంతా హుటాహుటిన రైలు దిగి వెళ్లిపోయారు. క్షణాల్లోనే రైలు నుంచి దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయి. మంటల్లో అరు బోగీలు పూర్తిగా తగుల బడిపోయాయి. అయితే ప్రస్తుతం ఆ ైన్ లాగిన వ్యక్తి పరిస్థితి బాగోలేదని తెలుస్తోంది. ఆ రహదారి అతను పడిన అందోళనతో ఏమి కానీ తీవ్ర అస్వస్థతకు గురైనట్టు సమాచారం. వెంటనే రైల్వే సిబ్బంది అతనను చికిత్స నిమిత్తం దగ్గరలోని అసుపతికి తరలించినట్టుగా తెలుస్తోంది. ఇక ైన్ లాగిన వ్యక్తిని శ్రీకాకుళం జిల్లా పలాస అని సమాచారం.

అవినీతిపై పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి..
పీస్తోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని ఓ పెద్ద పంజా ఓ గోరటా అడ్డుకుం టోందని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని, ప్రజల హక్కులను లాక్కుంటోందని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని, నాశనం చేయాలని ఈ పంజా సరుకల్పించిందని చెప్పారు. చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బాఘెల్ సుకర్మంలోనే మోదీ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ కొత్త ప్రాజెక్టుల వల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, ప్రజల జీవితాలు మెరుగుపడతాయని మోదీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సరుపా యూలు, అభివృద్ధి ప్రస్తాంల కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అంటాగర్ రాయ్‌పూర్ మధ్య నడిచే కొత్త రైలును మోదీ వర్చువల్ విధానంలో కెందా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అయుష్మాన్ భారత్ పథకం లబ్ధిదారులకు కార్డుల పంపిణీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ గవ్వర్ బైంద్రా పాల్గొన్నారు. ఈ ప్రమదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడినవారికి చికిత్స చేయించడానికి సహాయపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి భూపేష్ బాఘెల్ అంతకుముందు మోదీకి కొన్ని బహుమతులు అందజేశారు.

ఐ ప్యాక్ నివేదికలో ఏపీ ఎమ్మెల్యేల భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి..
ఎమ్మెల్యేల భాగస్వామ్యం, పనితీరుపై చర్చించారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఐప్యాక్ టీమ్ నివేదిక ఇవ్వగా, దీనిపై జగన్ చర్చించారని తెలుస్తోంది. గ్రాఫ్ తగ్గిన ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు వంటి అంశాలతో పాటు ఆయా నియోజకవర్గ ఇంఛార్జ్‌ల మార్పుపై చర్చ జరిపారని తెలుస్తోంది.

టెన్త్ అడ్వాన్స్‌డు ఫలితాల విడుదల

హైదరాబాద్,జాతి7 (యదార్థవాది) తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం విడుదల య్యాయి. ఈ ఫలితాలను ఎస్సెస్సీ బోర్డు అధికారులు విడుదల చేశారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో 80.59 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 71,695 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టగా, 66,732 మంది హాజరయ్యారు. ఇందులో 53,777 మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ ఫలితాల్లో బాలికలు 83.50 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 78.50 శాతం ఉత్తీర్ణత సాధించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో నిర్మిపేట జిల్లా 99.47 శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవగా, 53.69 శాతం ఉత్తీర్ణతతో జగిత్యాల జిల్లా చివరిస్థానంలో నిలిచింది. ఇక దీర్ఘకాల సంవత్సరం ఫలితాల్లో జనరల్ విద్యార్థులు 46 శాతం, వొకేషనల్ విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌కు చెందిన 1,29,494 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాయగా, 59,669 మంది ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ కోర్సులకు సంబంధించి 11,013 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 6,579 మంది పాసయ్యారు.

ఆశాలకు తెలంగాణలోనే అత్యధిక వేతనాలు

15 వేలమందికి నియామక పత్రాలు అందచేత
శిల్పకళావేదిక కారయక్రమంలో హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,జాతి7 (యదార్థవాది) దేశంలో అత్యధికంగా వేతనం తీసు కుంటున్న ఆశా వర్కర్లు తెలంగాణలోనే ఉన్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆశా వర్కర్ల మొబైల్ బిల్లులను ప్రభుత్వమే భరిస్తున్నదని చెప్పారు. బస్సీ దవాఖానలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో కొత్తగా ఎంపికైన 15 వేల మంది ఆశావర్కర్లకు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి హరీశ్ రావు నియామక పత్రాలు అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు ఏ రోగం వచ్చినా గాంధీ, ఉస్మానియా దవాఖానలకు వెళ్లేవాళ్ల మని.. నర్సంపేటలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారని వెల్లడించారు. దీంతో ఉస్మానియా, గాంధీ హాస్పిటళ్లలో ఓపీ భారం తగ్గిందని చెప్పారు.గ్లోబర్ హైదరాబాద్ పరిధిలో మూడు ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీశ్ చెప్పారు. కేసీఆర్ కిట్‌తో మాతా శిశు మరణాలను తగ్గించామని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా టీ డయాగ్నొస్టిక్స్‌లో ఉచితంగా 134 పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. ఆశావర్కర్ల సేవలు మరరిపోలేనివని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణలోని ఆరోగ్య సేవలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానలపై మొగ్గు చూపుతున్నారని చెప్పారు. కరోనా సమయంలో ఆశావర్కర్ల సేవలు విశేషమైనవని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ అవార్డులు రావడం అనందకరమని మంత్రి హరీశ్ రావు అని వెల్లడించారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ.9,750 వేతనం ఇస్తున్నామన్నారు.

రాజేంద్రనగర్, జూలై 7 (యదార్థవాది) రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి డివిజన్ లోని మధుబన్ కాలనీలో ప్రజా సమస్యలపై బస్తీలో పర్యటన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. బస్తీలో నెలకొన్న ప్రజా సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం మధుభన్ కాలనీలో వర్షాల వల్ల దెబ్బతిన్న ఎల్లమ్మ దేవాలయం నిర్మాణ పనులను పర్యవెక్షించారు.బోనాల ఉత్సవాలు సమీపిస్తున్నందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలే దేయంగా తెలంగాణ రాష్ట్రం పని చేస్తుందని సృష్టించేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్ యూత్ వెంకటేష్ ఎల్లయ్య బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యం కారణంగా ఉరేసుకున్న మహిళ

మదనాపురం, జూలై 7 (యదార్థవాది): మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన ఎరుకలి సిల్మాత్ రేణుక భర్త చిన్న పాపన్న 33సంవత్సరాల వివాహిత కడుపునొప్పిని భరించలేక మృతి చెందింది. మృతురాలు తండ్రి బొజ్జన్న పిర్యాదు మేరకు ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం, గురువారం సాయంత్రం దాదాపు ఆరు గంటల సమయాన రేణుక కడుపునొప్పితో భాదపడుతూ తండ్రి బొజ్జన్నకి,భర్త చిన్న పాపన్నకి పోన్ ద్వారా సమాచారం అందించిందన్నారు. కడుపునొప్పి తీవ్రం కావడంతో తట్టుకోలేక ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చీరను చుట్టి ఉరి వేసుకున్నట్లు వెల్లడించారు.మృతురాలు రేణుకకి భర్తతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు. శుక్రవారం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై మురళి సూచించారు.

ఈటలను సిఎం అభ్యర్థిగా ప్రకటించాలి

ముదిరాజ్ సంఘం నేతల డిమాండ్

రామడుగు, జూలై 7 (యదార్థవాది): మాజీ మంత్రి, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రామడుగు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బిడ్డ అయిన ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేగా, ఆర్థిక శాఖ మంత్రిగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా తన బాధ్యతలను నిర్వర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి మనసుల్లో నిలిచిపోయాడని, ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు జిట్టవేణి రాజు, ముదిరాజ్ సంఘం సదరు పెద్దమనిషి ఈగ రాజేశం, పెద్దమనుషులు ఉత్తెం రాయమల్లు, మామిడి రాయనర్సు, జిట్టవేని లచ్చయ్య, సామంతుల తిరుపతి, జిట్టవేని అంజిబాబు, మామిడి రమేష్, రాగం వెంకటి, సొసైటీ డైరెక్టర్ లు పెసరి రాజమౌళి, సామంతుల తిరుపతి, ముదిరాజ్ యువసేన సభ్యులు మామిడి కుమార్, సామంతుల కార్తీక్, ఉత్తమ్ కుమార్, ఉత్తం కార్తీక్, బానవేని మధు, అంజనేయులు, కొండయ్య, హనుమంతు,రాజేశం, భూమయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ కుటుంబానికి పరామర్శ

రామడుగు, జూలై 7 (యదార్థవాది): రామడుగు మండలం గుండి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెహబూబ్ కుమార్తె జునేరా ఫిర్దోస్ కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఇటీవల మరణించింది. రోజువారి కూలీ చేసుకొని బ్రతికే కుటుంబం కావడంతో ఆర్థికంగా చాలా దయనీయమైన పరిస్థితుల్లో ఉండగా వారి పరిస్థితిని గమనించిన వార్డు సభ్యులు పారునంది కొమురయ్య, నాయకులు మచ్చ రమేష్ లు కరీంనగర్ కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు కంసాల శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. కాగా కంసాల శ్రీనివాస్ శుక్రవారం మెహబూబ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మినుకుల తిరుపతి, షకీల్, కరీంనగర్ బిఆర్ఎస్ నాయకులు మారుముల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

డాక్టర్ భవాని రెడ్డి, సూపర్ వైజర్ ప్రమీల

మదనాపురం, జూలై 7 (యదార్థవాది) : నులిపురుగుల భారిన పడకుండా వాటి నివారణకు జాగ్రత్తలు అవసరమని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్ ప్రమీల అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు,అంగన్ వాడి కార్యకర్తలకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ నెల 20వ తేదీన నులిపురుగుల దినోత్సవ సంధర్భంగా ఒకటి నుండి 19 సంవత్సరాల వారికి అల్బెందజోల్ 400ఎంజి మాత్రను మింగించాలన్నారు. ఆరోజు వేసుకోకుండా ఉన్న వారికి 27వ తేదీన ఖచ్చితంగా వేయాలన్నారు. అందుకు పిల్లల తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గరుకుల వైద్యులు డాక్టర్ ఆనంద్, ఆయా గ్రామాల ఉపాధ్యాయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలిగిన రైతులు అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ అభ్యర్థన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబును ఆదేశించింది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ భూమి రికార్డులను కలెక్టరేట్లోని రికార్డు గదులు, బావులపాడు మండల కార్యాలయంలోని రికార్డు గదులతో పాటు మంగళగిరిలోని రాష్ట్ర పురాతన రికార్డులు భద్రపరచు కార్యాలయంలో కూడా వెదకాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ మేరకు రెవిన్యూ అధికారులు సిబ్బంది శ్రమించి అన్ని రికార్డులు పరిశీలించారు.

బిఆర్ఎస్ ను తప్ప..

విపక్ష నేతల అరెస్టు దేనికి సంకేతం

కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో బిఆర్ఎస్ రెండు ఒకటే

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి

దేవరుప్పుల, జూలై 7 (యదార్థవాది): ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ నరేంద్రమోడీ వరంగల్ పర్యటనలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను తప్ప మిగతా పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయించడం సిగ్గుచేటని బయటికి బిజెపి,బిఆర్ఎస్ కుస్తీలు పడుతున్నట్లు నటిస్తున్నా లోపల దోస్తీ పడుతున్నాయని.బిజెపికి ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయకుండా ఇతర పార్టీల ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం దొందూ దొందేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే కాలంలో కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను ఇంటికి పంపించడం ఖాయమని ఆయన అన్నారు. ముందస్తుగా అరెస్టయిన వారిలో సిపిఐ నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి,ఆయా పార్టీల నాయకులు యాకస్వామి, నాగరాజు, తదితరులను నాయకులు ఉన్నారు.

గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి అమృత

తాండూరు, జూలై 7 (యదార్థవాది): గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యకరమైన నవజాత శిశువును జన్మనివ్వాలనే సదుద్దేశంతో ప్రభుత్వం, వైద్యశాఖ ఉన్నత అధికారులు గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి అమృత వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి అమృత అర్హత కలిగిన 15 మంది గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన న్యూట్రిషన్ కిట్లను మొదటి విడతలో భాగంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా, రక్తం వృద్ధి చెందాలని న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. న్యూట్రిషన్ కిట్ నవజాత శిశువు పెరుగుదలకు ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నదని గుర్తు చేశారు.గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్యకరమైన నవజాత శిశువును జన్మనిస్తారని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యుల సురేష్ కుమార్, ఫార్మసిస్ట్ శాంతా మణి, పల్లె దవాఖాన వైద్యులు అనిత, ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండిలో ఇంటింటికీ బీసీ నినాదం

కరీంనగర్, జూలై 7 (యదార్థవాది): రామడుగు మండల పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ బీసీ నినాదాన్ని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రజలకు వివరించారు.బీసీ సంక్షేమ సంఘం రామడుగు మండల బాధ్యుడు అనుపురం వెంకటేష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు పాల్గొని జూలై 15 న హైదరాబాద్ లో నిర్వహించే బీసీల రాజకీయ బాట ప్లీనరీ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల వృత్తులు వేరైనా మన నెత్తురు ఒక్కటే అని అన్నారు.ఓటు మనదే సీటు మనదే మేమెంతో మాకంతా అనే నినాదాన్ని ప్రజలకు వివరించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానం పై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించేందుకు 10 వేల మంది బీసీ ప్రతినిధులతో ఈ నెల 15న జరిగే ప్లీనరీకి నియోజకవర్గం నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని లక్ష్మణ్, గొనపల్లి వెంకటేష్, కోయల్కార్ నవీన్, శ్రీపల్లి రామకృష్ణ, శ్రీరామోజు కిషన్, అనుపూరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ప్రధాని వైఖరి ప్రకటించాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

వరంగల్, జూలై 7 (యదార్థవాది) : హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మొట్టమొదటిగా ప్ర ధానమంత్రి హోదా ఓరుగల్లుకు వ స్తున్న సందర్భంగా ప్రధాని మోదీ చారిత్రాత్మక చరిత్ర కల వరంగల్ కి రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం, ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొదటి సారి వస్తున్నాడు రామప్పకి గుర్తిం పు తీసుకు రావడంలో కిషన్ రెడ్డి పాత్ర గొప్పది వరంగల్ కి ఎన్నో పెండింగ్ సమస్యలు.ఎయిర్ పోర్ట్ అంశంతో పాటు చాలా సమస్యలు వు న్నాయి మోడీ ఉపన్యాసంలో వరం గల్ కి కేటాయింపులు ఇవ్వాల్సింది గా వరంగల్ పౌరుడిగా కోరుకుంటు న్నాము. కిషన్ రెడ్డికి మా మా సమస్య గురించి మీకు తెలుసు మూడవసారి మీరు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అ య్యారు. ఎస్సీ వర్గీకరణను పార్ల మెంట్ లో ప్రవేశపెట్టాలన్నారు తెలం గాణాలో జరిగే ఎన్నికల ముందే వర్గీ కరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపె డితే మీకు అనుకూలంగా ఉంటా ము బిల్లు ప్రవేశక పెట్టకపోతే రాజకీ యంగా మాకు అనుకూలమైన నిర్ణ యము మేము తీసుకుంటాము.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రధాని మోడీ వెంకయ్య నాయుడుతో ఉన్న ఫోటోలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్య క్షుడు తీగల ప్రదీప్ గౌడ్, గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెస్పీ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న మాదిగ, గొర్రె బిక్షపతి, మంద రాజు మాదిగ, ఈర్ల కుమార్ మాదిగ, బీర్ మహేందర్ మాదిగ బొడ్డు దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక డివిజన్ లోని మారుతి నగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు చేసిన తరువాతనే సిసి రోడ్డు పనులను చేపట్టాలని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన జలమండలి మేనేజర్ రోహిత్‌తో కలిసి మారుతి నగర్ లో పర్యటించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు.30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజ్ పైప్ లైన్ వలన మురుగు సమస్య ఉత్పన్నమవుతుందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు.

-గోల్నాక, జూలై 7 (యదార్థవాది)

ఉపతహసీల్దార్ కు ఘన సన్మానం

తహసీల్దార్ వెంకటస్వామి

తాండూర్, జూలై 7 (యదార్థవాది) బషీరాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వీరేశం బాబు వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయానికి స్థానచలనం కావడంతో తహసీల్దార్ వెంకటస్వామి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యాలయ అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు ఉపతహసీల్దార్ వీరేశం బాబుకు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈసందర్భంగాతహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ ఉపతహసీల్దార్ వీరేశం బాబు అధికారులతో కలిసిమెలిసి ఉండే వారిని గుర్తు చేశారు. కార్యాలయానికి ప్రజలు ఎవరు వచ్చిన, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా తన దృష్టికి తెచ్చేవారని వివరించారు. వారి సేవలు మరువలేనివని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, సీనియర్ సహాయకులు వెంకటేశం, సర్వేయర్ ప్రభు, ఆపరేటర్ అరుణ్, తదితరకార్యాలయ అధికారులు,కార్యాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ లు అందజేత

ముస్తాబాద్, జూలై 7 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలో పోగొట్టుకున్న మూడు చరవాణిలను సంబంధిత యువకులకు శుక్రవారం అందించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కొన్ని రోజుల క్రితం మండలానికి చెందిన ముగ్గురు యువకులు వేరువేరు ప్రదేశాలలో తమ సెల్ ఫోన్లు పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారి ఐఎంఈఐ నంబర్ తో, సిఐఈఆర్ ప్రభుత్వ యాప్ ద్వారా ఫోన్ల ఆచూకీ తెలుసుకొని వాటిని స్వాదిన పరచుకొని సంబంధిత యువకులకు అందించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో తెలిపారు, సెల్ ఫోన్లు పోగొట్టుకున్న సంబంధిత వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసిందిగా మండల ప్రజలకు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుమేర్ చంద్ జైన్

దోర్నకల్, జూలై 7(యదార్థవాది) కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మున్సిపాలిటీ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాలా సుమీ చంద్ జైన్ ను ఎన్నుకున్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో విలేకరు సమావేశంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కలుపుకొని గతంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజార్టీ కన్నా ఎక్కువ మెజార్టీ చూపిస్తానని నాపై నమ్మకంతో పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జాటోత్ రామచంద్రు నాయక్, జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మాజీ కేంద్ర సహాయ మంత్రి బలరాం నాయక్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని సుమేర్చంద్ జైన్ అన్నారు.

రామంతపూర్, జూలై 7 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అమ్మవారి పదహారవ వార్షికోత్సవం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైప్రత్యేకపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎస్ రామ్ రెడ్డి, గంగిడి కృష్ణారెడ్డి, జానయ్య గౌడ్, శ్యామ్మోహనాచార్యులు, బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, రేపాక కుమారస్వామి, ఎండి ముస్తాక్, అశోక్, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

తూప్రాన్ లో బోనాల జాతరకు ఏర్పాట్లు

తూప్రాన్, జూలై 7 (యదార్థవాది): ప్రతి సంవత్సరం ఆషాదంలో అమ్మవారికి ముహూర్తాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఈ క్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనీ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా అమ్మవారి జాతర ఏర్పాట్ల గురించి మున్సిపల్ చైర్మన్ పురోహితుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పురోహితులు, పనిబాటల వారితో సమావేశం నిర్వహించారు. గ్రామ పెద్దలందరి సమక్షంలో ఆదివారం అమ్మ వారికి బోనాలు, సోమవారం గావులు, రంగాలు నిర్వహణ కార్యక్రమం మంగళవారం రోజున బౌరమ్మ పూజలు, ఒగ్గుకత కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడును. తూప్రాన్ మున్సిపల్ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పని బాటలవారు, కులసంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాటలో పంచాయతీ కార్మికులు

రెండవ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

గంభీరావుపేట, జూలై 7 (యదార్థవాది): న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండలం లోనిఅన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు, మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. మండల శాఖ అధ్యక్షులు షాదుల్లా మాట్లాడుతూ, కనీస వేతనం 19 వేలు చెల్లించి కార్యుకులందరిని పర్మినెంట్ చెయ్యాలన్నారు.జీవో నెం 51ని సవరించి, మళ్ళీ పర్సన్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబారులను గ్రామపంచాయతీ కార్యదర్శి సహాయకులుగా నియమించాలి. గ్రామపంచాయతీ నుంచి ఇచ్చే నిధులను కాకుండా, ప్రత్యేక గ్రాండ్ నుండి వేతనాలు చెల్లించాలి. 10 లక్షల రూపాయల వరకు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలి. జీవో 60 ప్రకారం స్వీవర్లకు రూ.15600 పంపు ఆపరేటర్లు,ఎలక్ట్రిషన్లు,కారోబార్,బిల్‌కలెక్టర్లకురూ.19500 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను తక్షణం రద్దు చేయాలనివారు కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాదుల ప్రధాన కార్యదర్శి బర్గెల బిక్షపతి భాస్కర్ రాములు ఎలుక దేవయ్య వనం ఎల్లం, నరసయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచకపోతే సమ్మెకు దిగుతాము

అగ్రికల్చర్ రీసెర్చ్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం

రాజేంద్రనగర్, జూలై 7 (యదార్థవాది): ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రాణాలకు తెగించి ముందుండి పోరాడితే రాష్ట్రం ఏర్పాటు తరువాత అగ్రికల్చర్ రీసెర్చ్ కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి విస్మరించారని అవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అగ్రికల్చర్ రీసెర్చ్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం కార్యవర్గ సభ్యుడు దుబ్బ సన్ని మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా చాలి చాలని జీతాలతో కుటుంబ భారాన్ని నేట్టు కొస్తున్నామని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ ప్రతుకులు బాగుపడతాయి అనుకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జీవో నంబర్ 60 ప్రకారం జీత భత్యాలు పెంచాలని కోరుతూ వర్సిటీ ఉప కులపతి ఆలాగే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించి కోరడం జరిగిందని అన్నారు. లేనిపక్షంలో ఈ నేల 13 వ తేదీన వర్సిటీ ప్రాంగణంలో శాంతియుత సమ్మె నిరసన కార్యక్రమాన్ని చేపడతామని అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు.తమ సమస్యల పరిష్కారం దిశగా ఉన్నతాధికారులతో చర్చలు జరిపి తమకు న్యాయం చేయాలన్నారు.

ఉందాల్సిన హక్కు అని, దాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, మనం చేసే చిన్నపాటి తప్పిదం వల్ల ఎన్ని విలువైన ప్రాణాలు బలయి పోతాయాని వివరించారు. అందుకే యువతను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్నామన్నారు. లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు తానే చెల్లిస్తానని, ఎవరూ ఒక్క రూపాయి చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్స్‌లు ఉచితంగా అందజేస్తామన్నరు. ముందు లెర్నింగ్ లైసెన్స్ ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం రవాణా శాఖ కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) ప్రజలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. తద్వారా రవాణా శాఖకు గత ఏడాది కేవలం ఫ్యాన్సీ నంబర్ ద్వారా రవాణాశాఖకు 74 కోట్ల ఆదాయం వచ్చిందని, అది ఈ ఏడాది వంద కోట్లు దాటుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. తాను రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పారదర్శకంగా రవాణాశాఖలో పనులు జరుగుతున్నాయని, అన్ని సేవలు దాదాపుగా ఆమ్లెన్ లోనే పోందే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు మంత్రి అందజేశారు.ఈకార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అర్ టి ఓ కిషన్ రావు, జిల్లా అర్ టి ఎ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్.జె.సి కృష్ణ, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ మక్కాల్ మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి నాయకులు పగడాల నాగరాజు తాజుద్దీన్, తోట వీరభద్రం, కొల్లు పద్మ తదితరులు ఉన్నారు.

ఈనెల 10 నుంచి.. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల

కొత్తగూడెం, జూలై 7 (యదార్థవాది): ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు నెలల తరబడి బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించకుండా, చట్టబద్ధ హక్కులు కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం గోసపెడుతోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి అన్నారు. డిమాండ్ల పరిష్కారంకోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు.అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు వంటా వార్పు చేస్తున్న మహిళాకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. వెయ్యి గౌరవ వేతనం చెల్లిస్తూ చేతులు దులుపుకుంటోందన్నారు, ఈ వేతనాన్ని సైతం నెలల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రమకు తగిన వేతనం చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం పెడచెవినపెడుతోందని విమర్శించారు. కోడిగడ్డు, ఆకుకూరలు, పప్పు, నూనెల బకాయి బిల్లులు, ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో మహిళా కార్మికులు అప్పులపాలయ్యారని, వీరికి చెల్లించే గౌరవ వేతనం కూడా సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంగన్వాడీ, ఆశా, ఇతర కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తోందని ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారంకోసం ఈ నెల 10 నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె నోలీసు జారీ చేసి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్రావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నవరపు వెంకటేశ్వర్లు, ప్రభావతి, మంగ, శ్రీదేవి, లక్ష్మి, రాధా, ఆకుల పద్మ, కాంత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మనిషికి ధాన్యం.. మనసుకు ధ్యానం అవసరం

టీటీడి కర్నూలు శాఖ కార్యనిర్వాహకులు మల్లు వేంకటరెడ్డి

మద్దూరు, జూలై 7 (యదార్థవాది): అర్థం వెంటపడి పరమార్థాన్ని మరిచి పోకూడదని, మనిషికి జీవించుటకు ధాన్యం ఎంత అవసరమో మనసు నిర్మలంగా ఉండుటకు ధ్యానం అంత అవసరం ఉందని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మద్దూరు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మహనీయులు అందించిన మహెూన్నతమైన వారసత్వం సంపదను అంది పుచ్చుకోవాలన్నారు. ధర్మప్రచారకులు ఆమంచి వేంకటేశ్వర శర్మ మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు మామిళ్ళపల్లి సదానంద శర్మ, గ్రామ పెద్దలు జి.తిమ్మారెడ్డి, జి.రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి స్వామి ఆశ్రమం వ్యవస్థాపకులు కేతావత్ హనుమా నాయక్, బి.రామకోటి నాయక్, వివిధ గ్రామాల భజన మండళ్ళ అధ్యక్షులు బి.నాగలింగమయ్య, జి.నాగలింగమయ్యగౌడ్, డి.ఆవులయ్య, చాకలి శ్రీనివాసులు, ఆనందాచారి, మురళి గౌడ్, తిమ్మా నాయక్, జి.నారాయణమ్మ, జి.ప్రమీలమ్మ, శేషన్న గౌడ్, చౌడయ్య, ఎల్ల సుబ్బుడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డోర్నకల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జగదీష్‌జి

డోర్నకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

డోర్నకల్, జూలై 7 (యదార్థవాది): పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ డీఎస్ జగదీష్ కు నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక పత్రము అందజేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు, ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎంతో నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం వర్గ విభేదాలు లేకుండా కలిసి పనిచేస్తానని గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నా నని మమ్మలను నమ్మి బాధ్యత అప్పజెప్పినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ కేంద్ర సహాయ మంత్రి పోరిక బలరాం నాయక్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోత్ నెహ్రూ నాయ, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, వచ్చే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ కమిటీ ద్వారా ప్రతి కార్యకర్తను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని, గతంలో డోర్నకల్ నియోజక వర్గానికి కాంగ్రెస్ కంచుకోటగా పేరు ఉండేదని మళ్లీ ఆ పేరుని నిలబెడతానని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే వరకు అహర్నిశలు పార్టీ కోసం కృషి చేస్తానని జగదీష్ అన్నారు. ఈ సమావేశంలో భూక్య తారాచంద్ అనంతుల ఉపేందర్ ఎల్లావుల హరికృష్ణ ఖాదర్ వీరస్వామి, బుట్టి విజయ్, ప్రవీణ్, ఇస్లావత్ అనిల్ పాల్గొన్నారు.

ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో సర్పంచ్ లక్ష్మి

ధర్మారం, జూలై 7 (యదార్థవాది): త్వరలో రాబోయే ఎన్నికలలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్క కుటుంబానికి అందాయని,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మంద శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచురి శ్రీధర్,యువజన విభాగం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మారం మండలం పెరుకపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి స్థానిక సర్పంచ్ మొట్టే లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై యువజన విభాగం కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా యూత్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని బారి మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల యువజన విభాగం అధ్యక్షులు మంద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బద్దం వెంకటరెడ్డి,జాయింట్ సెక్రెటరీ దేవి రాజేందర్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మడి అశోక్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తనవెని సదయ్య ,యూత్ అధ్యక్షులు పిట్టల మహేష్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు న్యతరి మహేష్,నాయకులు సాతరజుల సుమన్, బొంగని సత్యనారాయణ లైసెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల పొదలతో.. నిండు పోయిన క్రీడా ప్రాంగణాలు

తూప్రాన్, జూలై 7 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణ మైదానాలు పిచ్చి మొక్కలతో గచ్చా పొదలతో మండలంలోని గ్రామాలలో పేరుకుపోయి ఉన్నాయి. ప్రభుత్వ నిధులచే ఏర్పాటు చేయబడిన ఈ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా క్రీడాకారులు లేక క్రీడల నిర్వహణ లేక గ్రామ పంచాయతీ అధికారులు వాటి పైన శ్రద్ధ వహించక పోవడం వాటిని వాడుకోకపోవడం శోచనీయం. క్రీడా ప్రాంగణ పరిధిలోగల గ్రామంలోని యువకులు వివిధ క్రీడలను నిర్వహించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా పోటీలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కృత నిశ్చయంతో ప్రభుత్వాలు వీటిని ఏర్పాటు చేయడం జరిగింది.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణం

రామంతపూర్, జూలై 7 (యదార్థవాది): రామంతపూర్ భరత్ నగర్ లో రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహెూత్సవానికి ఉప్పల్ ఏ-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ రేణుక దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన అమ్మవారి కళ్యాణ మహెూత్సవం లో రామ్ రెడ్డి, లక్ష్మణ్, బల్ రెడ్డి జానయ్య, కృష్ణ రెడ్డి రమేష్, ఉపేందర్ రెడ్డి, సందీప్, దాస్ గారు, సుధాకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో.. బూత్ కమిటీ నియామకం

హాజరైన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ముస్తాబాద్, జూలై 7 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బూత్ కమిటీల నియామకం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ఎన్నికల్లో బూత్ కమిటీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. వారితోపాటు నాయకులు కూడా ప్రజలకు అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ దుర్గాప్రసాద్, ఎంపీపీ శరత్ రావు,జడ్పీటీసీ నర్సయ్య,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రావు,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు బాలకిషన్,పార్టీ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మున్సిపల్ వైర్ పర్సన్ కొలన్ సుష్మ రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్ అజయ్ బిఆర్ఎస్ నాయకులు బండి శ్రీకాంత్ యాదవ్ బుచ్చిరెడ్డి కొనమోళ్ళ శ్రీనివాస్ గడ్డం శ్రీనివాస్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ మురళి పాల్గొన్నారు.

-రాజేంద్రనగర్, జూలై 7 (యదార్థవాది)

రామచంద్రాపురం,జూలై 7 (యదార్థవాది) వరంగల్ లో జరగబోయే మోడీ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపునిచ్చారు.రామచంద్రపురం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి రెడ్డి మాట్లాడుతూ శనివారం వరంగల్ లో నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు సూచించారు. శనివారం ఉదయాన్నే సభ ఉంది కావున అందరూ ఉదయాన్నే భారీ సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్, భూపాల్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,కటిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

అమీన్ పూర్ జూలై 7 (యదార్థవాది) అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం పంచమ వార్షికోత్సవంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి ఆయా వార్డుల కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొత్తపేటలో రక్తదాన శిబిరం

ఘనంగా ఎంఎస్ ధోని జన్మదిన వేడుకలు

కోనసీమ జూలై 7 (యదార్థవాది) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఎంఎస్ ధోని 42వ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆవరణ దగ్గర గుంజ మదన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమంలో యువకులు ధోని అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు అనంతరం రావులపాలెం బ్లైట్ లైట్ అంధుల-వృద్ధుల అనాథల ఆశ్రయము నందు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం కన్వీనర్ గుంజా మదన్ మాట్లాడుతూ ధోని పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయదలచినట్లు తెలిపారు. ఎంఎస్ ధోని అసమాన్య వ్యక్తి ఆయన అందరికి ఆదర్శం అని ఆయన అన్నారు.

మిల్లెట్ హోటల్ ను సందర్శించిన బిజెపి

విశాఖపట్నం జూలై 7 (యదార్థవాది) విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న ముఖ్య అతిథులుగా విశాఖ పట్నం గవర్నర్ బంగ్లా ఎదురుగా ఉన్నటువంటి మిల్లెట్ టిఫిన్స్ వాసన పోలే రెస్టారెంట్ నడుపుతున్న సుదీర్ని మహిళా మోర్చా ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2023వ సంవత్సరాన్ని మిల్లెట్స్ ఇయర్ గా ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా మిల్లెట్స్, రైతులను ప్రోత్సహించే క్రమంలో బిజెపి ఆధ్వర్యంలో హోటల్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు జిల్లా ఇన్చార్జ్ పరశురామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్ మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు రోహిణి భువనేశ్వరి మహిళా మోర్చా జిల్లా నాయకులు పద్మ సుబ్బలక్ష్మి స్పందన మొదలగు వారు పాల్గొన్నారు.

యవాపుర్ లో డ్రైనేజీ పనులు ప్రారంభం

తూప్రాన్ జూలై 7 (యదార్థవాది) మండలంలోని యావాపూర్ గ్రామంలో 34 లక్షల గడ నిధులతో డ్రైనేజీ కాలువ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ శేరి నరసింహారెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద నుండి గుడ్డయి కుంట వరకు 400 మీటర్ల మేర కాలువను నిర్మించడానికి జెసిపి ద్వారా పనులు చేపట్టారు. గ్రామంలో వివిధ కాలనీలో మురికి నీరు పేరుకుపోయి దోమలు కీటకాలు వ్యాప్తి చెందుతాయని దీని దృష్ట్యా పేరుకుపోయిన నీటిని కుంటలోకి పంపే డ్రైనేజీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం అనుమతులతో మాకేం పని!

అనుమతులు ఎందుకు అధికారుల అండ ఉండగా

పటాన్ చెరు జూలై 3 (యదార్థవాది) అంతా మా ఇష్టం అనుమతులతో మాకేం పని అంటూ ఇష్టారీతిగా దుకాణ సముదాయాలు నిర్మాణాలు చేపడుతూ అక్రమాలకు తెరలేపుతున్నా అధికారుల కంటికి కనబడడం లేదు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో పాశ మైలారం పారిశ్రామిక వాడకు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని యథేచ్ఛగా పదుల సంఖ్యలో అక్రమంగా కమర్షియల్ దుకాణ సముదాయం నిర్మాణాలు చేపడుతున్నారు. పేదోళ్లు చిన్నపాటి గుడిసె వేసుకుంటే క్షణాల్లో వాలిపోయే అధికారులు అక్రమంగా దుకాణ సముదాయం నిర్మాణాలు జరుగుతున్నా వాటి జోలికి వెళ్లకుండా నిద్రావస్థలో ఉండి అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి. కానీ,అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి ఆర్థిక,అంగ బలం,రాజకీయ పార్టీ చెందిన నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతోనే పనులు కాని చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.దీంతో పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ దాన్ని ఆచరించడంలో గ్రామ స్థాయి అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని పట్టర్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి రెండేళ్ల క్రితమే వాటికి అనుమతులను ఇచ్చారని అన్నారు. దుకాణ సముదాయంకు ఎక్కడా అనుమతి లేదని చెప్పే అధికారులు ఇస్నాపూర్ లో దుకాణ సముదాయం నిర్మాణాలకు అనుమతులెలా వచ్చాయో ప్రశ్నార్థకంగా మారింది.

వార్డు కార్యాలయం తనిఖీ చేసిన బన్నాల

చిలుకానగర్ జూలై 7 (యదార్థవాది) చిలుకా నగర్ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో ప్రజలకు సుపరిపాలన అందించాలని లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన పరిపాలన వార్డు కార్యాలయంను శుక్రవారం సాయంత్రం కార్పొరేటర్ బన్నాల గీత ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు నమోదైన అన్ని ఫిర్యాదులను, వాటి పరిష్కరించిన రికార్డును పరిశీలించారు. గత నెల 16 నుండి 30వ తేదీ వరకు మొత్తం 37 ఫిర్యాదులు రాగా అందులో 33 ఫిర్యాదులు పరిష్కారం కాగా నాలుగు ఫిర్యాదులు ఆచరణలో ఉన్నాయి. ఈ సందర్భంగా విభాగాల వారిగా ఒక్కొక్క ఫిర్యాదు దారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం గురించి ఆరా తీశారు. కార్పొరేటర్ వార్డు కార్యాలయ అధికారులను అభినందించారు. ఇదే విధంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సపరిపాలన అందించాలని అన్నారు. అదే విధంగా ప్రతి నెల వారి ఫిర్యాదుల రిపోర్టును విభాగాల వారిగా తయారుచేసి రికార్డు చేయాలని కార్యాలయం ఇన్చార్జ్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యాలయం అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, పండ్ల కిషన్ గౌడ్, బాణాల నారాయణరెడ్డి, ఎండి షఫీ, ఎండి గౌస్,బింగి శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ మెటీరియల్ పంపిణీ

భారతీ నగర్ జూలై 7(నిఘా న్యూస్) భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ,యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ద్వారా శుక్రవారం ఎంపీపీ ఎస్ స్కూల్లో నోట్ పుస్తకాలు,పెన్సిల్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ సిందు ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాలామంది చిన్నారులు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరంగా ఉంటున్నారని తెలిపారు.స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ కంపెనీ వారు అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రంని చూసి త్వరలోనే మరమ్మతుల పనులు చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ కంపెనీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ కోఆర్డినేటర్ శేకర్ టీచర్ రజిత,సర్కిల్ అధ్యక్షుడు నరసింహ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అజీముద్దీన్,సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్ మైనారిటీ నాయకులు గౌస్ కుతుబుద్దిన్ తదితరులు ఉన్నారు.

మ్యాట్ ల్యాబ్ లో ముగిసిన అధ్యాపకుల శిక్షణ

రాజేంద్రనగర్ జూలై 7 (యదార్థవాది) గండిపేట మండలం లోని సిబిఐటి కళాశాలలో గత మూడూ రోజులగా నడుస్తున్న మ్యాట్ ల్యాబ్ లో అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం ముగిసినది.ఈ మూడు రోజులు సిములింక్ హెచ్టిఎల్ కోడ్ జనరేషన్ మెడికల్ ఇమేజింగ్ ఆప్టిమైజేషన్ ఎలక్ట్రిక్ వెహికల్ మెషిన్ డీప్ లెర్నింగ్ టూల్‌బాక్స్‌లలో శిక్షణ జరిగినట్టు ఈ కార్యక్రమ నిర్వాహకుడు డా.టి.అరవింద బాబు తెలిపారు.మొదటి రోజు సిములింక్‌తో డైనమిక్ సిస్టమ్ మోడలింగ్ రెండవ రోజు మ్యాట్ ల్యాబ్ తో మెడికల్ ఇమేజింగ్ ఆప్టిమైజింగ్ మూడవ రోజు మ్యాట్ ల్యాబ్ సిములింక్‌తో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలు మెషిన్ లెర్నింగ్ డీప్ లెర్నింగ్ మీద శిక్షణ ఇచ్చినట్టు డాక్టర్ పి.విజయ బాబు తెలిపారు. కాప్రికాట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో ప్రొడక్ట్ మేనేజర్ జె.ఫ్రేమ్ కుమార్ ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యహరించనట్టు అరవింద బాబు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నర్సింహులు అధ్యక్షత వహించి ఈ టెక్నాలజీ తరంలో కళాశాల్లో నడిచే అంతర్గత శిక్షణ కార్యక్రమాలు అధ్యాపకులు ఎంతో అవసరం అని తెలిపారు.

భోలక్‌పూర్‌లో పోలీస్ ఆవుట్ పోస్టు ప్రారంభం

హైదరాబాద్ (యదార్థవాది): ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్, రంగానగర్‌లో గంగపుత్ర సంఘం భవనం వద్ద శుక్రవారం భోలక్‌పూర్‌లో పోలీస్ ఆవుట్ పోస్టును స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానికంగా ఉండే ప్రజలకు పోలీస్ ఆవుట్ పోస్టు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇక్కడి నమోదైన ఫిర్యాదులు ప్రధాన పోలీస్ స్టేషన్‌కు చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ కార్పొరేటర్ ఎండి గౌస్‌ద్దీన్, చిక్కడపలిష్ట్ ఏసీపీ యాదగిరి, సీఐ జహంగీర్ యాదశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖని చౌరస్తాలో మోడీ దిష్టి బొమ్మ దహనం

గోదావరిఖని (యదార్థవాది): కాంగ్రెస్స్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్స్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు యం యస్ రాజ్ ఠాకూర్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ పై మోడీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం వల్ల గుజరాత్ కోర్టు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరిగిందని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని,రాహుల్ గాంధీకి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు.మోడీ ప్రభుత్వం సీబీఐ, ఈడీ,ఐటీ లను వాడుకుండు ప్రతి పక్ష నాయకులని భయభ్రాంతులకు గురిచేస్తున్నదని,కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలకు భయపడదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఐ.కృష్ణ

గోదావరిఖని (యదార్థవాది): ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచి జనరల్ బాడీ సమావేశాన్ని శుక్రవారం ఐ ఎఫ్ టీ యూ కార్యాలయంలో నిర్వహించారు.ఈ యొక్క సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు ఐ కృష్ణ పాల్గొని మాట్లాడారు.ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పరిస్థితులు దీనావస్థలో ఉన్నాయని, ప్రైవేట్ మేనేజ్మెంట్ గేట్ పాసుల విషయంలో ఇబ్బందులు ఉన్నాయని,బ్యాగర్స్, స్టీచ్చర్స్ కార్మికులకు సమయాపాలన లేకుండా 18 గంటల నుండి 24 గంటలు వరకు పని చేయించుకుంటు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యల పై మేనేజ్మెంట్ కు అనేక పద్ధతులలో తెలియచేశామని, స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బదిలీ కావడం వల్ల డిమాండ్స్ ను చర్చించడానికి అవకాశం లేకుండా పోతుందని, వెంటనే అసిస్టెంట్ లేబర్ కమిషనర్సు ఏర్పాటు చేయాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు.సమస్యల విన్నపాన్ని నెల రోజులుగా మేనేజ్మెంట్ పక్కకు పెడుతుందని,సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు పోయే పరిస్థితిని తెచ్చుకోవద్దని, ఇప్పటికైనా మేనేజ్మెంట్ స్పందించాలని లేనిచో 15 రోజుల తర్వాత సమ్మెలోకి పోతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈ నరేష్, తిప్పని రామ్ కి, బద శ్రవన్, ఆర్ సురేష్, శ్రీకాంత్, బి సతీష్, రూపేష్, సంతోష్, జాగేటి సతీష్, ఆవుల రాకేష్, మర్రి రాము, మల్లేష్, మర్రి శ్రావన్, ఎస్ శివకుమార్, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ

విశాఖపట్నం జూన్ జూలై 7 (యదార్థవాది) గాజువాక 88 వ వార్డు పరిధి దువ్వాడ సెక్టార్ ఒకటిలో శుక్రవారం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ పి.సింహాచలం వార్డ్ కార్పొరేట్ మహాలక్ష్మి నాయుడు పాల్గొని డెంగ్యూ మలేరియా తదితర వ్యాధుల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించి ప్రతి శుక్రవారంఫ్రై డే -డ్రై డే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ ఆరోగ్య వైద్యాధికారి కిరణ్ కుమార్ మధిర సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ క్రై షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజ్గిరి, జూలై 7 (యదార్థవాది): చిన్నారులకు అవసరమైన అన్ని రకాల ఉత్పత్తిలో ఒకే చోట లభించడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తగ్గుతుందని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం సాయి నగర్ చౌరస్తాలోని సాయిరాం అపార్ట్మెంట్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ క్రై పిల్లల కోసం ఏర్పాటు చేసినషోరూంను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిరుచులకు అనుగుణంగా కొత్తదనం కోరుకునే వారికి ఇవి ఎంతో ఉపయోగం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 141 గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, నిర్వాహకులు సూర్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద కుటుంబానికి సాయం

కోనసీమ, జూలై 7 (యదార్థవాది): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామం మట్టలదొడ్డిలో జరిగిన అగ్నిప్రమాదంలో విత్తనాల వీరభద్రానికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతై ఆస్తి నష్టం సంభవించింది. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం వారు వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్ గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్ సెక్రెటరీ శీలం కొండబాబు శెట్టి ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థసారథి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముషిని వెంకటరమణ జాయింట్ సెక్రెటరీ కడలి భీమా కుడిపూడి గణపతి వాసంశెట్టి విఘ్నేష్, రాయుడు కార్తిక్ వీరవల్లి నాగేంద్ర,మట్టపర్తి మణికంఠ అప్పారి శివన్నారాయణ అప్పారి రామకృష్ణ, అప్పారి జయ రాజు అప్పారి రాంబాబు బొంతు ఏసు శీలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఆదానీల దిష్టిబొమ్మ దహనం

ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి

కాప్రా, జూలై 7 (యదార్థవాది) ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, ప్రజల దృష్టిని మరల్చి దేశ సంపదను ఆదాని-అంబానీలకు పంచుతున్న మోడీ బాగోతాన్ని పార్లమెంట్ సాక్షిగా బట్టబయలు చేసిన రాహుల్ గాంధీపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనయించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి, దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి దేశాభివృద్ధికి పాటుపడిన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షసానందం పొందుతున్న మోడీ నియంతృత్వ వైఖరికి నిరసనగా, దేశ సంపదను దోచుకుంటున్న ఆదాని,అంబానీల పెత్తందారి వైఖరికి వ్యతిరేకంగా శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం ఈసీఐఎల్ లో మోడీ, ఆదాని, అంబానీల దిష్టిబొమ్మను ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కుమార్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. యాదగిరి మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లంబు శ్రీను, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మునిలి శ్రీనివాస్, శ్రీకాంత్ ఎస్సీ సెల్ కమలాకర్ ఎస్సీ సెల్, సుధాకర్ సంపత్, గౌస్ సచిన్, రాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బిల్లులు వెంటనే చెల్లించాలి

సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

వలిగొండ, జూలై 7 (యదార్థవాది) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సింగిల్ విండో,ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులకు చెల్లిం చాల్సిన బిల్లులు విడుదల చేయక పోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం సేకరించి నెలలు గడుస్తున్నా వారికి బిల్లులు రాకపోవడంతో ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు విత్తనాల,ఎరువుల కొనుగోలుకు ప్రయివేట్ వ్యక్తుల నుండి లేదా సంస్థల నుండి అప్పులు తెచ్చుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని గతంలో పంట సాగు చేసుకోవడానికి చేసిన అప్పులు తీర్చే పరిస్థితులు లేవని రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.

పారిశుద్ధ్యం పనులపై నిర్లక్ష్యం తగదు

జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం, జూలై 7 (యదార్థవాది): పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించిన శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ. పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం తగదని అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడు, నాలుగు జోనల్ పరిధిలోని జగదాంబ జంక్షన్, పూర్ణ మార్కెట్, ప్రధాన రోడ్డు, పాత పోస్ట్ ఆఫీస్, పోర్టు రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీస్, ఫిషింగ్ హార్బర్, సత్యం జంక్షన్, హెచ్.బి.కాలనీ, వెంకోజిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని ప్రతీ ప్రాంతంలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ముఖ్యంగా ఫిషింగ్ ఆర్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే చెత్త తొలగించాలని ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా పడుతున్నందున ఆ ప్రాంతంలో దంపర్ బిన్ లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్-2023 బృందం రానున్న దృశ్య ప్రతీ ప్రాంతం శుభ్రంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరుకుగా ఉన్న గల్లీ ప్రాంతంలో కాలువలలోని వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటింటికి చెత్త తరలించే వాహనాలు వస్తున్న ఇంకా చెత్త రోడ్డుపై ఎందుకు పడుతుందని ఆరా తీశారు. చెత్త రోడ్డుపై వేయకుండా చెత్త తరలించే వాహనానికి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్యం జంక్షన్ నుండి హెచ్.బి. కాలనీ మీదుగా వెంకోజిపాలెం వరకు 80 అడుగుల రోడ్డును అభివృద్ధి పరిచేందుకు జివిఎంసి ప్రధాన ఇంజనీరు, పట్టణ పరిణాళిక అధికారులతో కలసి పరిశీలించారు. ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు, వార్డ్ సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

హుస్నాబాద్, జూలై 7 (యదార్థవాది): వివిధ సందర్భాల్లో ప్రమాదవశాత్తూ మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ సభ్యుల కుటుంబాలకు హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్సు సౌకర్యం కల్పిస్తోందని, ఎవరైనా కార్యకర్తలు అనుకోని రీతిలో ప్రమాదానికి గురై మృతి చెందితే వారి కుటుంబాలకు రెండు లక్షల ఇన్సూరెన్సు కింద ఇచ్చి ఆదుకుంటున్నదని తెలిపారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నమిలికొండ రమేష్ మృతి చెందగా వారి సతీమణి రమాదేవి, అక్కన్నపేట మండలం అంతక్కపేట గ్రామానికి ఎట్టబోయిన వీరామల్లు మృతి చెందగా వారి సతీమణి పద్మ, చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన చందా శ్వేతా మృతి చెందగా వారి భర్త సతీష్ కుమార్ పార్టీ ఇన్సూరెన్స్ రూ 2 లక్షల చొప్పున 6 లక్షల రూపాయల విలువ గల మూడు బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. రెండు లక్షలు ఇన్సూరెన్సు కింద బాధిత కుటుంబానికి మంజూరయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బీఆర్ఎస్ నాయకుల,ప్రజాప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి వైస్ చైర్మన్ రాజిరెడ్డి, తిరుపతి బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య సర్పంచులు బెజ్జంకి లక్ష్మయ్య సన్నిల వెంకటేశం సుద్దాల ప్రవీణ్ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శివప్రసాద్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో..

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

యువ పోరాట యాత్రకు తరలిన ముత్యాల మల్లేష్ యాదవ్

చిగురుమామిడి, జూలై 7 (యదార్థవాది) రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో నిర్వహించిన యువ పోరాట యాత్రకు మండలం నుండి పెద్ద ఎత్తున యువకులను తీసుకొని మద్దతుగా తరలి వెళ్లి శివసేన రెడ్డికి ఘన స్వాగతం పలికినట్లు చెప్పారు.అనంతరం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి చేపట్టిన యువ పోరాట యాత్రకు యువత నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు దేశ,రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతుందని, పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఉత్సాహంతో ఉన్నారన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ దినదిన పూర్వ వైభవం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోతరాజు రాములు, మధుకర్ యాదవ్, రవీందర్, శ్రీనాథ్, పోలు కార్తీక్, గుర్రం శ్రీనివాస్,కుదర ఈశ్వరయ్య, ప్రశాంత్,అరుణ్,మాచర్ల లక్ష్మణ్, గుండేటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నల్ల దుస్తులతో.. కొత్తగూడెంలో నిరసన

కొత్తగూడెం, జూలై 7 (యదార్థవాది): తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీకి తెలంగాణ గడ్డపై అడుగు పెట్టే నైతిక హక్కు లేదని,గడిచిన తొమ్మిదేళ్ళలో తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ ప్రజానీకానికి సమాధానం చెప్పి ఇక్కడ పర్యటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ప్రశ్నించారు.విభజన హామీలను విస్మరించి మోడీ తెలంగాణ పర్యటిస్తున్న సందర్భంగా వరంగల్ లో సిపిఐ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైటాయించి, పోర్లు దండాలు పెడుతూ నిరసనవ్యక్తంచేశారు.ఈసందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా వంటి హామీలను నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతున్నారని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తెలంగాణకు గుండెకాయలాంటి బొగ్గు నిక్షేపాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూసింగరేణిసంస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటున్నారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువులు, రైల్వే చార్జీల పెంపు వంటి చర్యలు ఆదానీ అంబానీలను కుబేరులను చేస్తే దేశ ప్రజలను దివాలా తీయించాయన్నారు. మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజల మధ్య చిచ్చు రేపుతున్నారని, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న బిజెప్తికి తెలంగాణలో స్థానం ఇవ్వబోమన్నారు. తెలంగాణకు ఏ ఒక్క మేలు చేయకుండా తెలంగాణలో మోడీ అడుగు పెడుతున్న జూలై 8న రోజు తెలంగాణ ప్రజలకు చీకటి రోజన్నారు. వరంగల్ అరెస్టు చేసిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నేతలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, ప్రజా సంఘాల నాయకులు భాగ్యలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, జ్యోతి, పుట్టి భాగ్యలక్ష్మి, యాకూబ్, లావణ్య, రుక్సానా తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ యస్‌హెచ్‌వోగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జహంగీర్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న తోటి సిబ్బంది, స్థానిక నేతలు.

- హైదరాబాద్ (యదార్థవాది)

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మల్కాజ్గిరి, జూలై 7 (యదార్థవాది): మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని బాల సరస్వతి నగర్‌లో నివసిస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు ఉపేందర్ తల్లి శ్రీరామ్ ఎల్లమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల చనిపోవడం బాధాకరమని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ నాయకులు జివిన్వి సతీష్ కుమార్ రాము యాదవ్ గుండా నిరంజన్ బాబు సత్యనారాయణ మోహన్ రెడ్డి నర్సింగ్ రావు సూరి బాలకృష్ణ, ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు: కోలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 7 (యదార్థవాది) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల అయోధ్య నగర్ కు చెందిన మహిళలు కేంద్ర రాష్ట్ర వైఫల్యాల పై నిరంతరం పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై చంద్రకళ భాగ్యలక్ష్మి స్వప్న ఉమా వెంకటమ్మ సత్యమ్మ వారి మిత్ర బృందంతో డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగ భవాని ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభత్వం ఏర్పాటు కాగానే ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం అడ బిడ్డలకు 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్ బేకు శ్రీనివాస్ నర్సింగ్ కిరణ్ పాషా శివ మోహన్ మహిళ కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి రేవతి తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లిలో మల్లారెడ్డి పూజలు

కీసర, జూలై 7 (యదార్థవాది) నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఓయూ కాలనీ, రాంపల్లిలో ఉన్న కనకదుర్గ దేవాలయంలోని అమ్మవారిని శుక్రవారం తెలంగాణ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, నాగారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెల్ల శ్రీధర్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్, నాగేందర్, దయాకర్ రావు, ఆంజనేయులు గౌడ్,యాదగిరి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించగలరు:

8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com